క్లుప్తంగా

సుబ్రహ్మణ్యేశ్వరుడికి రెండు గొడుగులు సమర్పణ



మోపిదేవి: స్థానిక శ్రీ వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి గుడివాడ వాస్తవ్యులు మాటూరి రంగనాథ్ రెండు గొడుగులను శనివారం సమర్పించారు. ఉదయం ఆలయానికి చేరుకున్న వారు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేయించారు. అనంతరం గొడుగులు ఆలయ అధికారులకు అందజేశారు. దాత కుటుంబ సభ్యులు, విస్సంశెట్టి రాజా, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

మోపిదేవిలో ప్రచారహోరు



మోపిదేవి: మండలంలో వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచారం చివరి రోజు శనివారం హోరెత్తించారు. ఏ మారుమూల ప్రాంతాలకు వెళ్లినా జగనన్నే సీఎం కావాలని కోరుతున్నారు. కోసూరువారిపాలెం, పెదప్రోలు గ్రామాల్లో పెద్ద ఎత్తున యువకులు, మహిళలు ఉత్సాహంగా శుక్రవారం రాత్రి ప్రచారంలో పాల్గొన్నారు. అవనిగడ్డ ఎమ్మెల్యే అభ్యర్థి సింహాద్రి రమేష్ బాబు, మచిలీపట్నం ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావు మంచి మెజార్టీతో విజయం సాధిస్తారని పార్టీ నాయకులు ధీమాగా ఉన్నారు. రమేష్‌బాబు కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

ఆఖరిరోజు ముమ్మరంగా ప్రచారం

మచిలీపట్నంటౌన్: వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ నగరంలో శనివారం ఆ పార్టీ శ్రేణులు ముమ్మర ప్రచారం నిర్వహించారు. ప్రచారానికి చివరిరోజు కావటంతో పలు డివిజన్లలో కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ర్యాలీలు నిర్వహించి ఓటర్లను చైతన్యపరిచారు. ఎమ్మెల్యే అభ్యర్థిపేర్ని కృష్ణమూర్తి (కిట్టు), ఎంపీ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావుకు ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి అఖండ విజయం చేకూర్చాలని కోరారు. పలు డివిజన్లలో తీన్‌మార్ డప్పులతో సందడి చేస్తూ ర్యాలీలు చేశారు. 12వ డివిజన్‌లో పార్టీ నగర కన్వీనర్ గూడవల్లి నాగరాజు, 22వ డివిజన్‌లో కార్పొరేటర్ ఏకశిరి వెంకటేశ్వరరావు, 8వ డివిజన్‌లో శ్రీరాం చిన్నా, 44వ డివిజన్‌లో ఆ డివిజన్ పార్టీ ఇన్‌ఛార్జి మామిడిబత్తుల అజయ్ ర్యాలీలు నిర్వహించారు. గడప గడపకూ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు.

కోడూరు: వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలంటూ ఆ పార్టీ శ్రేణులు శనివారం కోడూరు, పిట్టల్లంక, సాలెంపాలెం, ఉల్లిపాలెం, లింగారెడ్డిపాలెం, విశ్వనాథపల్లి, హంసలదీవి, వి.కొత్తపాలెం, మాచవరం, పోటుమీద గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు. జెడ్పీటీసీ యాదవరెడ్డి వెంకటసత్యనారాయణ, పార్టీ మండల కన్వీనర్ పరిశె మాధవరావు, జిల్లా రైతు విభాగం కార్యదర్శి కొండవీటి వీరవెంకటనారాయణరావు, ఎంపీటీసీలు బడే గంగాధరరావు, తిమ్మన నాంచారయ్య, దాసరి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మల్లంపల్లి(ఘంటసాల): ఘంటసాల మండలం మల్లంపల్లి, దేవరకోట, గోగినేనిపాలెం గ్రామాల్లో వైఎస్సార్ సీపీ శ్రేణులు విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

జగనన్నతోనే సంక్షేమ పథకాలు



గూడూరు: జగనన్న సీఎం అయితేనే సంక్షేమ పథకాలు కొనసాగుతాయని గూడూరు ఎంపీపీ సంగా మధుసూదనరావు, జెడ్పీటీసీ సభ్యుడు వేముల సురేష్ రంగబాబు పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా చివరి రోజైన శనివారం మండలంలోని వివిధ గ్రామాల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థుల గెలుపునకు పార్టీ శ్రేణులు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ శ్రేణులు ఇంటింటికీ వెళ్లి ఎమ్మెల్యే అభ్యర్థి ఉప్పాల రాము, బందరు ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖరరావుకు మద్దతుగా ప్రచారం చేశారు.

ఈవీఎం బ్యాలెట్‌పై అవగాహన



కోడూరు: ఎన్నికల్లో వినియోగించే ఈవీఎం బ్యాలెట్‌లో ఓటు వేసే విధానంపై ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు ప్రజలకు అవగాహన కల్పించారు. శనివారం మందపాకలలో ఎన్నికల ప్రచారం తర్వాత రమేష్‌బాబు.. నమూనా ఈవీఎం బ్యాలెట్‌ను ప్రజలకు చూపించారు. పార్టీ రైతు విభాగం జోనల్ ఇన్‌ఛార్జి కడవకొల్లు నరసింహారావు పాల్గొన్నారు.

మాట ఇచ్చారు.. హామీ నెరవేర్చారు..

- ఉల్లిపాలెం వారధికి 'బ్రాహ్మణయ్య' నామకరణం చేసిన వైఎస్సార్ సీపీ ప్రభుత్వం
- నాడు బ్రాహ్మణయ్య విగ్రహం ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే రమేష్‌బాబు



జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం నామకరణం చేసిన బ్రాహ్మణయ్య ఉల్లిపాలెం- భవానీపురం వారధి ఇదే

కోడూరు: బందరు మాజీ ఎంపీ, అవనిగడ్డ మాజీ ఎమ్మెల్యే, టీడీపీ కీలక నేత దివంగత అంబటి బ్రాహ్మణయ్యకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం సముచిత స్థానం కల్పించింది. 2019 ఎన్నికల సమయంలో అవనిగడ్డ నియోజకవర్గంలో పర్యటించిన జగన్‌మోహన్‌రెడ్డి కృష్ణానదిపై నిర్మించిన ఉల్లిపాలెం- భవానీపురం వారధికి అంబటి బ్రాహ్మణయ్య పేరు పెడతామని హామీ ఇచ్చారు. దీన్ని నెరవేరుస్తూ రెండేళ్ల కితం వారధికి బ్రాహ్మణయ్య పేరును ఖరారు చేస్తూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ప్రత్యేక జీవోను సైతం విడుదల చేసింది. ఆ పేరును కాగితాలకే పరిమితం చేయకుండా ప్రజల మదిలో చిరకాలం ఉండేలా ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు వారధి వద్ద ఈ ఏడాది మార్చి 11వ తేదీన బ్రాహ్మణయ్య విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేశారు.

బ్రాహ్మణయ్యకు కనీస గౌరవం ఇవ్వని టీడీపీ..

అవనిగడ్డలో టీడీపీ బలోపేతానికి అంబటి బ్రాహ్మణయ్య ఎనలేని కృషి చేశారు. అయినా ఆ పార్టీ ఆయన సేవలను గుర్తించలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. బ్రాహ్మణయ్య సేవలను పరిగణలోకి తీసుకొని తన తండ్రి పేరు ఉల్లిపాలెం వారధికి పెట్టాలని మాజీ ఎమ్మెల్యే, బ్రహ్మణయ్య కుమారుడు అంబటి శ్రీహరిప్రసాద్ టీడీపీ అధ్యక్షుడు,



విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, రమేష్‌బాబు, అంబటి శ్రీహరిప్రసాద్ (ఫైల్)

నాటి ముఖ్యమంత్రి చంద్రబాబుని కోరారు. ఆ తర్వాత చంద్రబాబు దీనిపై కనీస దృష్టి సారించలేదు. ఈ విషయాన్ని నాడు ఎమ్మెల్యే అభ్యర్థిగా ఉన్న సింహాద్రి రమేష్‌బాబు జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన సానుకూలంగా స్పందించారు. అధికారంలోకి రాగానే బ్రాహ్మణయ్య పేరు పెడతామని సభాముఖంగా హామీ ఇచ్చారు. హామీని నెరవేర్చడంతో పాటు బ్రాహ్మణయ్య విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేయడం సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

వైఎస్సార్ సీపీకే జై కొడుతున్న బ్రాహ్మణయ్య కేడర్

టీడీపీ ప్రభుత్వంలో బ్రాహ్మణయ్య అవనిగడ్డ ఎమ్మెల్యేగా, బందరు ఎంపీగా చేయడంతో ఆయనకంటూ ప్రత్యేక వర్గాన్ని, అభిమానులను సమకూర్చుకున్నారు. బ్రాహ్మణయ్య సేవలను నాటి టీడీపీ ప్రభుత్వం కనీసం గుర్తించకపోవడం, జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీని నెరవేర్చడంతో ఆయన కేడర్ మొత్తం వైఎస్సార్ సీపీకే జై కొడుతున్నారు. బ్రాహ్మణయ్య కుమారుడు శ్రీహరిప్రసాద్ కూడా రమేష్‌బాబు, ఎంపీ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావుకు మద్దతుగా ప్రచారం చేయడంతో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఆలోచనలో పడింది. ఈ పరిస్థితుల్లో జనసేన తరపున పోటీలో ఉన్న మండలి బుద్ధప్రసాద్ విజయంపై సందేహాలు ఎక్కువగా ఉన్నాయని కూటమి సభ్యులే బహిరంగంగా అనుకుంటున్నారని తెలుస్తోంది.

మోడల్ పోలింగ్‌స్టేషన్ ప్రారంభం

ఘంటసాలపాలెం(ఘంటసాల): ప్రజలకు ఓటు వేసేందుకు అవగాహన కల్పించడానికి మోడల్ పోలింగ్‌స్టేషన్ ప్రారంభించినట్లు ఘంటసాల తహసీల్దార్ నడింపల్లి భారతి విజయలక్ష్మి అన్నారు. ఘంటసాల మండలం ఘంటసాలపాలెం ఎంపీయూపీ స్కూల్లో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన పీఎస్ నంబర్ 25 మోడల్ పోలింగ్ స్టేషన్‌ను తహసీల్దార్ విజయలక్ష్మి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ నూతన ఓటర్లకు, ఓటర్లకు ఓటు వేసే విధానంలో భయాందోళన, ఇబ్బందులు లేకుండా ముందుగా అవగాహన కల్పించడానికి మోడల్ పోలింగ్‌స్టేషన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మండల విద్యాశాఖాధికారి 2 సెక్టార్ అధికారి ఎండీ మోమిన్, వీఆర్వో పి.నాగమల్లీశ్వరి, మండల ఎలక్షన్ అసిస్టెంట్ కె.పూర్ణచంద్రరావు, బీఎల్వో సీహెచ్.బాలశ్రీను, సిబ్బంది పాల్గొన్నారు.



ఘంటసాలపాలెం మోడల్ పోలింగ్ స్టేషన్ ప్రారంభించిన తహసీల్దార్ విజయలక్ష్మి తదితరులు

చల్లపల్లి: ప్రతి మండలంలో ఒక మోడల్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని ఎన్నికల అధికారుల ఆదేశాల మేరకు స్థానిక రామలింగయ్య ఎంపీపీ స్కూలును మోడల్ పోలింగ్ కేంద్రంగా తీర్చిదిద్దారు. భారతీయ సంస్కృతి, కళలను ప్రతిబింబించే బోర్డులు ఏర్పాటు చేశారు.

గూడూరు: మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని పోలింగ్ కేంద్రాన్ని మోడల్ పోలింగ్ కేంద్రంగా తీర్చిదిద్దారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం ప్రతి మండలంలో ఒక పోలింగ్ కేంద్రాన్ని మోడల్ పోలింగ్ కేంద్రంగా తీర్చిదిద్ది సౌకర్యాలు కల్పించాలి. దీన్ని ఇక్కడ ఏర్పాటుచేశారు.

కిట్టును ఆశీర్వదించండి

మచిలీపట్నంటౌన్: నియోజకవర్గ ప్రజలకు మంచి చేయాలనే లక్ష్యంతో రాజకీయాల్లోకి వచ్చిన నా కుమారుడు పేర్ని కృష్ణమూర్తి (కిట్టు)కు ఓటు వేసి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే పేర్ని నాని సతీమణి జయసుధ నియోజకవర్గ ప్రజలకు శనివారం విజ్ఞప్తి చేశారు. బందరు అభివృద్ధికి పాటుపడిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేసుకునేందుకు పేర్ని కిట్టును గెలిపించాల్సిన అవసరం ఈ ప్రాంత ప్రజలపై ఉందన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు), ఎంపీ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావుల ఎన్నికల గుర్తు ఫ్యాన్‌పై రెండు ఓట్లు వేసి అఖండ విజయం చేకూర్చాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

ఎన్నికల సామగ్రి డిస్ట్రిబ్యూషన్ కేంద్రం పరిశీలన



మచిలీపట్నంటౌన్: నగరంలోని నోబుల్ కళాశాల ఆవరణలో మచిలీపట్నం-75 అసెంబ్లీ నియోజకవర్గ సాధారణ ఎన్నికల నిర్వహణకు వినియోగించే సామగ్రి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డీకే బాలాజీ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణ ఎన్నికల పోలింగ్‌ను ఈ నెల 13వ తేదీ సోమవారం ఉదయం 7 గంటల నుంచి ప్రారంభమవుతుందన్నారు. 12వ తేదీ ఉదయం అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి పోలింగ్ సిబ్బంది ఈ కేంద్రానికి వచ్చి సామగ్రిని తీసుకెళ్లాలన్నారు.

అవనిగడ్డ: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డీకే బాలాజీ శనివారం పరిశీలించారు. ఏర్పాట్ల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ప్రజలకు మంచి చేశా.. మరోసారి అవకాశం ఇవ్వండి

అవనిగడ్డ అభ్యర్థి సింహాద్రి రమేష్‌బాబు

కోడూరు: ఐదేళ్లు మంచి చేశానని.. మరోసారి తనకు అవకాశమిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో నడుపుతానని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు అన్నారు. ప్రచారంలో చివరి రోజైన శనివారం రమేష్‌బాబు మండలంలోని మందపాకల, జరుగువానిపాలెం గ్రామాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో నియోజకవర్గంలో ప్రధాన సమస్యను పరిష్కరించినట్లు రమేష్‌బాబు చెప్పారు. తీరప్రాంత రైతులకు కంటిమీద కునుకు లేకుండా చేసిన 22ఏ నిషేధిత భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు తీరప్రాంత భూములకు పూర్తిస్థాయిలో తాగు, సాగునీటిని అందించినట్లు చెప్పారు. కోడూరు-అవనిగడ్డ ప్రధాన నిర్మాణాన్ని ప్రారంభించడంతో పాటు ఎదురుమొండి వారధి నిర్మాణానికి టెండర్ల ప్రక్రియ కూడా పూర్తి చేసినట్లు తెలిపారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం విద్య, వైద్యరంగాలకు పెద్దపీట వేసి అన్ని గ్రామాల్లో ప్రభుత్వ బడులను కార్పొరేట్ తరహాలో తీర్చిదిద్దినట్లు రమేష్‌బాబు చెప్పారు. కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో కూడా తాను ప్రజలకు అందుబాటులో ఉంచి సేవ చేయడంతో పాటు అవనిగడ్డ సీహెచ్‌సీలో కోవిడ్ సెంటర్‌ను ఏర్పాటు చేసిన విషయాలను గుర్తు చేశారు. వైఎస్సార్ సీపీ నుంచి జనసేనలో చేరిన వల్లభనేని బాలశౌరి, టికెట్ కోసం కండువాలు మార్చుకున్న మండలి బుద్ధప్రసాద్ మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. తనను ఎమ్మెల్యేగా, డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావును ఎంపీగా గెలిపించడానికి రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేయాలని కోరారు. పార్టీ రైతు విభాగం జోనల్ ఇన్‌ఛార్జి కడవకొల్లు నరసింహారావు, జెడ్పీటీసీ యాదవరెడ్డి వెంకటసత్యనారాయణ, పార్టీ మండల కన్వీనర్ పరిశె మాధవరావు, సచివాలయాల మండల కన్వీనర్ కడవకొల్లు శ్రీనివాసరావు, ఎంపీటీసీ పరిశె వెంకటేశ్వరరావు, సర్పంచి అద్దంకి శివప్రసాద్, జొన్నా సీతారామయ్య, అప్పికట్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



ప్రచార రథంపై నుంచి ప్రజలకు అభివాదం చేస్తున్న రమేష్‌బాబు

మోడల్ బ్యాలెట్ పత్రాలు అందజేత

బంటుమిల్లి: బంటుమిల్లిలో మోడల్ బ్యాలెట్ పత్రాలను శనివారం వైఎస్సార్ సీపీ నేతలు అందజేశారు. ఈవీఎంలో 2వ పేరుగా ఉన్న ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి పెడన ఎమ్మెల్యేగా ఉప్పాల రమేష్(రాము)ను, ఎలక్ట్రానిక్ మిషన్‌లో 3వ పేరుగా ఉన్న ఫ్యాన్ గుర్తుపైన ఓట్లు వేసి మచిలీపట్నం ఎంపీ అభ్యర్థిగా సింహాద్రి చంద్రశేఖరరావులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ప్రచారం చేశారు.

వైఎస్సార్ సీపీ అధికారంలోకి రావాలని ప్రత్యేక పూజలు



పెడన: వైఎస్సార్ సీపీ అధికారంలోకి రావాలని, అభ్యర్థులు అత్యధిక అసెంబ్లీ స్థానాల్లో విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ వాసవీ క్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం ఆలయంలో ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షుడు డాక్టర్ కొల్లూరి సత్యనారాయణ(చిన్నా) ప్రత్యేక పూజలు చేయడమే కాకుండా 108 కొబ్బరి కాయలను కొట్టారు. ఈ సందర్భంగా చిన్నా మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి రెండో సారి ఏపీ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయాలని, మచిలీపట్నం ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖరరావు, పెడన ఎమ్మెల్యే అభ్యర్థి ఉప్పాల రమేష్(రాము) విజయం సాధించాలని, పార్లమెంటులో అతిపెద్ద పార్టీగా గుర్తింపు పొందాలని కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు చిన్నా తెలిపారు. శ్రీవాసవి మాత ఆశీస్సులు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ఉండాలని కోరారు.

నాయీబ్రాహ్మణులకు ఉన్నత స్థానమిచ్చిన జగన్

- సేవకులుగా చూసిన టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు
- నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ కనకారావు

పెడన: నాడు చంద్రబాబు నాయీ బ్రాహ్మణులను సేవకులుగా చూడటమే కాకుండా ఎన్నో రకాలుగా అవమానించారని నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మల్కాపురం కనకారావు అన్నారు. పెడన నియోజకవర్గం వైఎస్సార్ సీపీ నాయీ బ్రాహ్మణ ఆత్మీయ సమావేశం పెడన ఫంక్షన్ హాల్‌లో శనివారం నిర్వహించారు. కనకారావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పెడన ఎమ్మెల్యే అభ్యర్థిగా ఉప్పల రమేష్(రాము)ను, మచిలీపట్నం ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖరరావును నాయి బ్రాహ్మణులంతా కలిసి గెలిపించుకునేందుకు సమావేశం ఏర్పాటు చేశామన్నారు. చంద్రబాబు హయాంలో నాయీ బ్రాహ్మణులను దేవాలయాల్లోకి అడుగుపెడితే తోకలు కట్ చేస్తానని అన్న విషయాలను మరచిపోకూడదన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నాయీ బ్రాహ్మణులకు దేవాలయాల్లో పాలకులుగా నియమించి ఉన్నత స్థానం కల్పించారని గుర్తు చేశారు. ఈ విషయాలను బట్టి ఎవరు మంచి చేశారో గుర్తు పెట్టుకుని ఓటేయాలన్నారు. కార్యక్రమంలో పెడన పట్టణ నాయీ బ్రాహ్మణ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పోలవరపు రామకృష్ణ, ఉపాధ్యక్షులు పెరగటూరు సూరిబాబు, కార్యదర్శి దాలిపర్తి లోకేశ్వరావు, కృష్ణా జిల్లా సంక్షేమ సంఘం అధ్యక్షులు మురళీకృష్ణ, గౌరవ అధ్యక్షులు ప్రాకర్ల వేణుగోపాల్ బాబు, పమిడిముక్కల సర్పంచ్ ఆముదలపల్లి సుబ్రహ్మణ్యం, నిడుమోలు ఏసుబాబు, జిల్లా యువజన నేత కిరణ్ కుమార్ పాల్గొన్నారు.



అభినందిస్తున్న రాము, కనకారావు తదితరులు

- పెడన పట్టణ నాయీ బ్రాహ్మణ అధ్యక్షుడిగా పోలవరపు రామకృష్ణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పెడనలో నిర్వహించిన నాయీ బ్రాహ్మణ ఆత్మీయ సమావేశంలో రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మాల్కాపురం కనకారావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెడన 17వ వార్డుకు చెందిన పోలవరపు రామకృష్ణను పెడన పట్టణ నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా నియమించారు. ఉపాధ్యక్షులుగా తరగటూరు సూరిబాబు, కార్యదర్శిగా దాలిపర్తి లోకేశ్వరావులను ఎన్నుకున్నారు. ఎన్నికైన రామకృష్ణ, సూరిబాబులను ఉప్పాల రమేష్(రాము) అభినందించారు.

ఎదురులేని నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి



ప్రచారంలో ముదిరాజ్ మహాసభ నేత శ్రీనివాసరావు తదితరులు

పెడన: ఎదురులేని నాయకుడిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిలుస్తారని, రానున్న ఎన్నికల్లో మళ్లీ సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డి పగ్గాలు చేపట్టడానికి ముదిరాజ్‌లు అండగా నిలుస్తారని ఏపీ ముదిరాజ్ మహాసభ కృష్ణా జిల్లా అధ్యక్షుడు తుమ్మా శ్రీనివాసరావు అన్నారు. వైఎస్సార్ సీపీ పెడన ఎమ్మెల్యే అభ్యర్థి రమేష్(రాము), మచిలీపట్నం ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖరరావుల గెలుపు కోసం పెడన నియోజవర్గంలో ముదిరాజ్ మహాసభ నాయకులు ఆయా పల్లెల్లో తిరిగి ఓట్లను అభ్యర్థించారు. తుమ్మా మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రగా ఉన్నప్పుడు రాజశేఖర్‌రెడ్డి ముదిరాజులను గుర్తించి బీసీ-డీ నుంచి బీసీ-ఏ లోకి మార్చి న్యాయం చేయడానికి ముందుకు వెళ్తే విద్రోహశక్తులు కొన్ని సుప్రీంకోర్టుకు పోయి స్టే తీసుకువచ్చారన్నారు. ప్రస్తుత సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేకంగా ముదిరాజు కార్పొరేషన్ ఏర్పాటు చేసి బీసీ కమిషన్‌లో ముదిరాజులకి ప్రత్యేక స్థానం కల్పించారన్నారు. ప్రచారంలో డాక్టర్ విజయ్‌కుమార్, వైఎస్సార్ సీపీ రాష్ట్ర మహిళా విభాగం సంయుక్త కార్యదర్శి సుజాత తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే పథకాల కొనసాగింపు

ఎమ్మెల్యే అభ్యర్థి సింహాద్రి రమేష్ బాబు

దాలిపర్రు(ఘంటసాల): రాష్ట్ర ప్రజల కోసం వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాల కొనసాగింపునకు మనందరం జగనన్నను గెలిపించుకుందామని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు అన్నారు. ఘంటసాల మండలం దాలిపర్రు గ్రామంలో ఎమ్మెల్యే సింహాద్రి శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ కాలనీలోని ప్రజలతో మమేకమవుతూ అవ్వాతాత, అక్క చెల్లెమ్మల యోగ క్షేమాలు తెలుసుకుంటూ రెండు నెలలుగా ఆగిన సంక్షేమ, అభివృద్ధి పథకాలు, పెన్షన్లు త్వరలోనే మన వలంటీర్ల ద్వారా మీ ఇళ్ల వద్దకే వస్తాయన్నారు. దాలిపర్రు గుండేరు డ్రెయిన్‌పై రూ.60 లక్షలతో రెండు లిఫ్ట్ ఇరిగేషన్లు ఏర్పాటు చేసి దాలిపర్రు, లంకపల్లి, పూషడం, యండకుదరు, మాజేరు గ్రామాల్లోని ఐదు వేల ఎకరాలకు సాగునీరందించిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలని, ఎమ్మెల్యేగా సింహాద్రి రమేష్‌బాబు అనే తనకు, ఎంపీ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావుకు మీ పవిత్రమైన రెండు ఓట్లు సీలింగ్ ఫ్యాన్ గుర్తుపై వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి బూటకపు హామీలను నమ్మి మోసపోవద్దని, రెండు నెలలుగా అవ్వాతాతలను పెన్షన్ కోసం ఎంత ఇబ్బందులకు గురి చేశారో గుర్తు చేసుకోవాలన్నారు. అమలు సాధ్యం కాని వాగ్దానాలతో ప్రజలను వెన్నుపోటు పొడవడానికి వస్తున్న కూటమి అభ్యర్థులకు మీ ఓటు ద్వారా గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. నవరత్నాల ద్వారా చెప్పిన, చెప్పని సంక్షేమ, అభివృద్ధి పథకాలను 99 శాతం అమలు చేసిన జగనన్నను మనస్ఫూర్తిగా మీరంతా దీవించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ డోకిపర్తి శాంతకుమారి, వైఎస్సార్ సీపీ నేతలు డోకిపర్తి రాజశేఖర్, గడ్డేటి ప్రేమరాజు, కూనపురెడ్డి శ్రీనివాసరావు, చిన్నం వెంకటేశ్వరరావు, పోలాబత్తిన శేఖర్ బాబు, గడ్డేటి శ్రీహరి, గోవాడ కర్ణుడు, గడ్డేటి బాలాజి, గడ్డేటి ప్రశాంత్ కుమార్, యడ్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.



దాలిపర్రులో ఎన్నికల ప్రచారంలో సింహాద్రి రమేష్‌బాబు, సర్పంచ్ శాంతకుమారి, నేతలు

వైఎస్సార్ సీపీతోనే మరింత అభివృద్ధి

ఎన్నికల ప్రచారంలో పేర్ని (కృష్ణమూర్తి) కిట్టు

కోనేరుసెంటర్: వైఎస్సార్ సీపీతోనే బందరు మరింత అభివృద్ధి చెందుతుందని ఆ పార్టీ బందరు అసెంబ్లీ అభ్యర్థి పేర్ని (కృష్ణమూర్తి) కిట్టు తెలిపారు. పల్లె తుమ్మలపాలెం, పాతేరు, పోలాటితిప్ప గ్రామాల్లో శనివారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు.

గ్రామాల్లోకి అడుగుపెట్టిన కిట్టుకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. మహిళలు హారతులు పట్టి ఆశీర్వదించారు. వృద్ధులు కిట్టును విజయీభవ అంటూ మనసారా ఆశీర్వదించి హత్తుకున్నారు. ప్రచార రథంపై ఆయా గ్రామాల్లో విస్తృత ప్రచారం చేశారు. బందరు అసెంబ్లీ అభ్యర్థిగా తనను, పార్లమెంట్ అభ్యర్థిగా డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర్‌ను అఖండ మెజార్టీతో గెలిపించి.. ముఖ్యమంత్రి మీ అందరి కోసం చేసిన కృషికి రుణం తీర్చుకోవాలని కోరారు. కార్యక్రమంలో పలువురు నేతలు పాల్గొన్నారు.



బందరులో జరిగిన ఎన్నికల ప్రచారంలో పార్టీ శ్రేణులు

ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

- 3,400 మంది సిబ్బంది
- 67 బస్సుల ద్వారా 22 రూట్లలో ఈవీఎంల తరలింపు
- ఈఆర్వో వెంకటరమణ, డీఎస్పీ రమేష్‌బాబు

పెడన: నియోజకవర్గంలో ఎన్నికల నిర్వహణకు అన్ని చర్యలు తీసుకున్నారు. ఈ నెల 13వ తేదీన ఉదయం ఏడు నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు జరిగే పోలింగ్ నిమిత్తం ఎన్నికల సిబ్బందిని పూర్తిస్థాయిలో వినియోగించేలా సన్నద్ధం చేశారు. నియోజకవర్గంలో ఎన్నికల విధులు నిర్వహించేందుకు ప్రిసైడింగ్ అధికారులు 518, అదనపు ప్రిసైడింగ్ అధికారులు 518, ఇతర పోలింగ్ సిబ్బంది 1,296 మందిని వినియోగిస్తున్నట్లు పెడన ఎన్నికల అధికారి వెంకటరమణ తెలిపారు. వీరు కాకుండా మెడికల్, టెక్నికల్, ఆర్టీసీ, పోలీస్ సిబ్బంది వెయ్యి మందికిపైగా ఉన్నారన్నారు. ఆదివారం ఉదయం ఏడు గంటల నుంచి ఎన్నికల సామగ్రి పంపిణీకి సంబంధించి ప్రక్రియ ప్రారంభమవుతుందన్నారు. ఆర్టీసీ బస్సులు 25, ప్రైవేటు బస్సులు 42 మొత్తం 67 బస్సులను 22 రూట్‌లకు పంపించి 216 పోలింగ్‌బూత్‌లకు సామగ్రిని, ఎన్నికల సిబ్బందిని తరలిస్తారని ఈఆర్వో వివరించారు. ఈవీఎంలు తరలించే ప్రతి బస్సుకు కూడా జీపీఎస్ సిస్టమ్ ద్వారా పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో 41 క్రిటికల్ బూత్‌లున్నాయని తెలిపారు. వెబ్ కాస్ట్ ద్వారా పర్యవేక్షించేలా 155 బూత్‌లు వద్ద కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు. 216 బూత్‌లుండగా 120 బూత్‌లు వద్ద వీల్ చైర్లు ఏర్పాటు సిద్ధంగా ఉంచామన్నారు.



అవనిగడ్డలో పోలీసు కవాతు

క్రిటికల్ వద్ద పారామిలటరీ బలగాలు

నియోజకవర్గంలోని 17 ప్రాంతాల్లో 41 క్రిటికల్ బూత్‌లున్నాయని, ఇక్కడ పారామిలటరీ బలగాలు మోహరింపు ఉంటుందని మచిలీపట్నం శిక్షణ కేంద్రం డీఎస్పీ రమేష్‌బాబు తెలిపారు.

అవనిగడ్డ: నియోజకవర్గంలో 267 పోలింగ్ బూత్‌లు ఉండగా మొత్తం 2,168 మంది అధికారులు, సిబ్బంది ఎన్నికల విధులు నిర్వహించనున్నట్టు ఎన్నికల రిటర్నింగ్ అధికారి బాలసుబ్రహ్మణ్యం చెప్పారు. ఒక్కో పోలింగ్ కేంద్రానికి ఆరుగురు చొప్పున మొత్తం 1,602 మంది పోలింగ్ సిబ్బంది. 20 శాతం రిజర్వ్ సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు. మొత్తం 30 సెక్టార్ అధికారులు, 20 మంది మైక్రో పరిశీలకులతో పాటు తహసీల్దార్ కార్యాలయాల సిబ్బంది పని చేస్తారన్నారు. 183 చోట్ల వెబ్ కాస్టింగ్‌ని ఏర్పాటు చేశామని, 600 మంది సెంట్రల్ పారామిలటరీ సిబ్బంది, స్థానిక పోలీసులు పహారా ఉంటుందన్నారు. పారా మిలటరీ, పోలీసులతో డీఎస్పీ మురళీధర్ ఆధ్వర్యంలో కవాతు జరిగింది.

ప్రశాంత ఎన్నికలకు పటిష్ట చర్యలు

పెడన: ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి పటిష్ట చర్యలు తీసుకున్నామని, ఓటర్లను చైతన్య పరచడానికి పోలీసులు కవాతు నిర్వహించారని పెడన ఎన్నికల అధికారి పి. వెంకటరమణ అన్నారు. పెడన పోలీస్ స్టేషన్ నుంచి పెడన మార్కెట్ యార్డు వరకు శనివారం పోలీసులు, పారామిలటరీ బలగాలు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా పీవో వెంకటరమణ మాట్లాడుతూ పెడన నియోజకవర్గంలో అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవడమే కాకుండా పటిష్ట నిఘా ఏర్పాట్లును చేశామన్నారు. కవాతులో ట్రైనీ ఐపీఎస్‌లు రాజ్‌కృష్ణ, మరియన్ మిలన్, కమాండెర్ ఎస్‌కే నాథ్, డీఎస్పీ కె.రమేష్‌బాబు, పెడన సీఐ నాగేంద్రప్రసాద్, ఎస్ఐ సూర్యశ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



పోలీసుల కవాతులో ఈఆర్వో వెంకటరమణ, ట్రైనీ ఐపీఎస్‌లు, తదితరులు

ఏర్పాట్లు పూర్తి

గూడూరు: మండలంలో ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తయ్యాయని తహసీల్దారు ఎస్.ఎస్.శాంతి తెలిపారు. మండలంలోని ముక్కొల్లు, గూడూరు, తరకటూరు, పోలవరం తదితర గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ ఎస్.ఎస్.శాంతి శనివారం పరిశీలించి ఏర్పాట్లు సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో 9 పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించినట్లు వెల్లడించారు. ఇక్కడ ముందస్తు చర్యలు తీసుకున్నామన్నారు. ఆర్ఐ నస్రీన్ ఆరా, వీఆర్వోలు బషీర్, కోటేశ్వరరావు, కరీముల్లా, ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.